అర్హులందరూ తప్పనిసరిగా ఓటేయాలి

బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో కలెక్టర్ యాస్మిన్ బాషా

జగిత్యాల, మే 6: లోక్‌సభ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఓటేయాలని కలెక్టర్ షేక్ యాస్మిన్‌బాషా పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ ఓటు వేసే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 1430 మంది ఓటర్లకు గాను సుమారు 660 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో జగిత్యాల రూరల్ తహసీల్దార్ రాంమోహన్ పాల్గొన్నారు.

భూమయ్య సేవలు వెలకట్టలేనివి

వెల్గటూర్, మే 6: మండల విద్యాధికారి బత్తుల భూమయ్య విద్యా రంగానికి చేసిన సేవలు వెలకట్టలేనివని ఉపాధ్యాయ సంఘాల నాయకులు సీహెచ్ నర్సింగం, నీలం సంపత్ కొనియాడారు. వెల్గటూర్, ధర్మపురి, బుగ్గారం, ఎండపల్లి మండలాల విద్యాధికారిగా బాధ్యతలు నిర్వహించిన భూమయ్య మరణం బాధాకరమన్నారు. సోమవారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యారంగానికి, ఆర్థిక, అనారోగ్య పరిస్థితులు ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగులకు చేసిన సేవలను కొనియాడారు. లయన్స్ క్లబ్ ద్వారా ఆయన అందించిన సామాజిక సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో చింతపండు నర్సింగం, సీహెచ్ శేఖరయ్య, గూడ జీవన్ కుమార్, బందెల అనిల్ కుమార్, సత్య నారాయణ, టీ.కుమారస్వామి, నీలం సంపత్, బండారి రాజయ్య, ఎం ఆర్‌సీ సిబ్బంది వైద్య వెం కటేశ్, బొలిశెట్టి శ్రీనివాస్, దుర్గం కవిత, జాడి రాజరాణి, ఎన గందుల చంద్రయ్య తదితరులు ఉన్నారు.

భూమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయ సంఘం నేతలు

గులాబీ దళపతికి అపూర్వ స్వాగతం

- పెద్దసంఖ్యలో తరలివచ్చిన జనం
- కేసీఆర్ బస్సుపై అభిమానుల పూలవర్షం
- జై కేసీఆర్ నినాదాలతో హోరెత్తించిన యువకులు
- మేడిపల్లిలో గజమాలతో సత్కారం

కోరుట్ల రూరల్: మోహన్‌రావుపేటలో కేసీఆర్ బస్సుపై పూలవర్షం

మెట్‌పల్లి,మే 6: జగిత్యాల నుంచి నిజామాబాద్‌కు బయల్దేరి వెళ్లిన బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌కు మార్గ మధ్యంలో మెట్‌పల్లిలో ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. పెద్దసంఖ్యలో తరలివచ్చిన జనం అభిమాన నేత బస్సుపై పూలవర్షం కురిపించారు. మహిళలు మంగళహారతులిచ్చి స్వాగతించారు. యువకులు 'జై..కేసీఆర్..జై తెలంగాణ' నినాదాలతో హోరెత్తించారు. ఆర్టీసీ డిపో, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ కూడళ్లలో పటాకులు కాల్చారు. కేసీఆర్ వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు రాణవేని సుజాత, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్లు , కో ఆప్షన్ సభ్యులు ఉన్నారు.

కోరుట్లలో..

కోరుట్ల, మే 6: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కోరుట్ల బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం ఘన స్వాగతం పలికారు. సాయంత్రం 5.40 గంటలకు నిజామాబాద్ రోడ్ షోకు బస్సు యాత్రగా వెళ్తున్న కేసీఆర్‌కు మార్గ మధ్యంలో కోరుట్ల కొత్త బస్టాండ్, అంబేద్కర్ చౌక్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు సాదర స్వాగతం పలికారు. పటాకులు కాల్చి, పూల వర్షం కురిపించారు. కేసీఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ బస్సు వెంట పరుగులు తీశారు. బస్సులోంచి ప్రజలకు అభివాదం చేసిన కేసీఆర్ మెట్‌పల్లికి వెళ్లారు. బస్సులో కేసీఆర్‌తో పాటూ ప్రయాణిస్తున్న జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల కోరుట్లకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులను కేసీఆర్‌కు పరిచయం చేయడం కనిపించింది.

కోరుట్ల రూరల్, మే 6: జగిత్యాల నుంచి నిజామాబాద్ రోడ్ షోకు వెళ్తున్న కేసీఆర్‌కు మండలంలోని మోహన్‌రావుపేట, వెంకటాపూర్, గుమ్లాపూర్ రహదారిపై మహిళలు మంగళహారతులతో పూలతో ఘనస్వాగతం పలికారు. మోహన్‌రావుపేటలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, మండలాధ్యక్షుడు నత్తిరాజ్‌కుమార్, సహకార సంఘం అధ్యక్షుడు గడ్డం ఆదిరెడ్డి, వెంకటాపూర్, గుమ్లాపూర్ వద్ద ఎంపీపీ తోట నారాయణ, మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. కాగా మాజీ సీఎం కేసీఆర్ బస్సులో నుంచే అభివాదం చేశారు. ఇబ్రహీంపట్నం,మే 6 : మండల పరిధిలోని మేడిపల్లి క్రాసింగ్ వద్ద మాజీ సీఎం కేసీఆర్‌కు ప్రజలు పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. యువకులు జై కేసీఆర్ నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎలాల దశరథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ, నాయకులు లక్ష్మారెడ్డి, చిన్నారెడ్డి, రెబ్బటి రాజేందర్, సురేష్, రాజశేఖర్, జింక శ్రీను, అల్లూరి రఘుపతిరెడ్డి, రవికాంత్‌రెడ్డి, జగన్, తుక్కారాం, చిన్నరాజన్న ఉన్నారు.

మేడిపల్లి: గజమాలతో సత్కరిస్తున్న నేతలు

గజమాలతో సత్కారం

మేడిపల్లి, మే 6 : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు బస్సు యాత్ర సోమవారం మేడిపల్లికి చేరుకున్నది. ఆయనను జడ్పీ ఉపాధ్యక్షుడు వోద్దినేని హరిచరణ్ రావు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు గజమాలతో సత్కరించారు. పూలవర్షం కురిపించారు. జడ్పీ ఉపాధ్యక్షుడు వోద్దినేని హరిచరణ్ రావు బస్సులోకి ఎక్కి తొలి సీఎం కేసీఆర్‌కు నమస్కారం చేశారు. ఇక్కడ ఎంపీపీ దోనకంటి ఉమాదేవి, రాజరత్నకర్‌రావు, బీఆర్ఎస్ మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

మెట్‌పల్లి: బస్సులో నుంచి అభిమానులకు అభివాదం చేస్తున్న కేసీఆర్

కోరుట్ల: కేసీఆర్‌కు స్వాగతం పలికేందుకు వచ్చిన మహిళలు

నమస్తే తెలంగాణ CLASSIFIED

VEHICLE FOR SALE

★Volkswagen Polo, Model: 2017, Veh No. TS07FM2822 Contact: Indusind Bank Cell: 9493260274.
NTK-311232

VEHICLE FOR SALE

★Hyundai XCENT, DIESEL Model: 2015, Veh No. TS22G8544 Contact: Indusind Bank Cell: 9493260274.
NTK-311233

LOST

★Daravath Ravi, S/o. Vasuram, Devunigutta Thada Racharla Gollapally, Yellareddypet Mandal, Rajanna Sircilla Dist, my passport V3774953, Lost travelling from Devuni Gutta Thanda to Gollapally any found call me 9848733184.
NTK-311455

CHANGE OF NAME

It is for General Information that I, **Madasu Sai Teja** S/o Madasu Sudhakar & Sharada R/o H.no. 8-1-422, Hanuman Nagar Godavarikhani, Ramagundam Mandal, Peddapalli Dist., 505209 Telangana. was adopted by **Punem Bhadramma** Residing at R/o H.no. 8-1-422, Hanuman Nagar Godavarikhani, Ramagundam Mandal, Peddapalli Dist., 505209 Telangana **on 25-04-2013** at Hanuman Nagar Godavarikhani through **O.S no. 147/2013** in the court of Hon'ble Junior Civil Judge at Godavarikhani.

Now, I hereafter be known as **PUNEM Sai Teja** S/o **PUNEM Bhadramma** Resident of H.no. 8-1-422, Hanuman Nagar Godavarikhani, Ramagundam Mandal, Peddapalli Dist., 505209 Telangana

CHANGE OF NAME

★**I, MOOTA MOUNIKA** D/o MOOTA BHUMAIAH, R/o. 3-191, JABITHAPUR, JAGITYAL, TS Changed My Name As **NARLA HARIKA** W/o. NARLA SHANKAR
NT-334261

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

వైద్యుడిపై దాడి హేయనీయం

- నిందితులను అరెస్ట్ చేయాలి
- హెచ్ఆర్‌డీఏ, ఐఎంఏ ప్రతినిధులు
- పీహెచ్‌సీల్లో నల్ల బ్యాడ్జీలతో వైద్యసిబ్బంది నిరసన

రాయికల్: పీహెచ్‌సీ వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న వైద్యసిబ్బంది

కోరుట్ల, మే 6: కోరుట్ల ప్రభుత్వ ఏరియా దవాఖాన వైద్యుడు శ్రావణ్‌కుమార్‌పై జరిగిన దాడి హేయమైన చర్య అని స్టేట్ హెచ్ఆర్‌డీఏ, ఐఎంఏ ప్రతినిధులు ఖండించారు. సోమవారం పట్టణంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం రోగుల సేవలో తపిస్తూ ప్రాణాలు నిలబెడుతున్న వైద్యులపై కొందరు పెట్రోల్ పోసి దాడి చేయడం సిగ్గు చేటన్నారు. నిందితులపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం విచారకరమన్నారు. 24 గంటల్లో నిందితులపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే 2 వేల మంది వైద్యులతో రిలే నిరాహార దీక్షలు చేపడుతామన్నారు. అన్ని సంఘాల ప్రతినిధులతో బుధవారం చలో కోరుట్ల నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం నిందితులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సీఐ సురేశ్‌బాబుకు వారు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ హెచ్ఆర్‌డీఏ రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్, టీజీడీఏ జనరల్ సెక్రటరీ రవి ప్రవీణ్‌రెడ్డి, విశాల్, కోరుట్ల దవాఖాన సూపరింటెండెంట్ సునీతారాణి, ఐఎంఏ కోరుట్ల ప్రతినిధులు రేగొండ రాజేశ్, కటుకం జగదీశ్వర్, రవి కిరణ్, దిలీప్ రావు, పసునూరి మనోజ్ కుమార్ ఉన్నారు.

రాయికల్, మే 6: కోరుట్ల ప్రభుత్వ దవాఖాన సిబ్బందిపై జరిగిన దాడి ఘటనను నిరసిస్తూ సోమవారం రాయికల్ ప్రభుత్వ దవాఖాన, ఒడ్డలింగాపూర్ పీహెచ్‌సీ సిబ్బంది సోమవారం నిరసన తెలిపారు. నల్లబ్యాడ్జీలు ధరించి దవాఖాన ఎదుట ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిందితులను అరెస్ట్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైద్యులు రవి, రజిత, శశికాంత్, రమేశ్, శిల్ప, కస్తూరి సతీశ్, సీహెచ్‌వో ప్రమీల, హెచ్ ఈ ఓ శ్రీనివాస్, సూపర్‌వైజర్ శ్రీధర్, ఏఎన్ఎంలు ఉన్నారు.

మేడిపల్లి, మే 6 : కోరుట్ల సీహెచ్‌సీలో వైద్యులపై దాడికి నిరసనగా సోమవారం మేడిపల్లి పీహెచ్‌సీ ఆవరణలో సిబ్బంది నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని నిరసన తెలిపారు. నిందితులందరిని వెంటనే అరెస్టు చేసి నాన్‌బెయిలెబుల్ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ సీహెచ్ఓ దేవన్న, సూపర్‌వైజర్లు పద్మలత, పోచమ్మ, పుష్పలత, దీవెన, గిరిధర్, ఏఎన్ఎంలు ఉన్నారు.

కోరుట్ల: పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న వైద్యసిబ్బంది

పోలీసులకు ఫిర్యాదు

కోరుట్ల, మే 6: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖాన వైద్య సిబ్బంది సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఆదివారం కొందరు దవాఖాన దాడి చేసి వైద్య సిబ్బందిని గాయపరిచారు. బాధ్యులపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కిరణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, సిబ్బందికి రక్షణ కల్పించాలని కోరారు. కాగా దవాఖానలో ఆదివారం నజీబుర్ రహ్మాన్ అనే ఆటో డ్రైవర్ మృతి చెందిన విషయం తెలిసిందే. వైద్య సిబ్బంది సకాలంలో చికిత్స అందించకపోవడంతో రహ్మాన్ మృతి చెందాడని ఆగ్రహంతో వైద్య సిబ్బందిపై మృతుడి బంధువులు దాడి చేశారు. ఈనేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు సుదక్షిణదేవి, శ్రీధర్ దవాఖానాను సోమవారం సందర్శించారు. గాయపడ్డ సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. సంఘటన పూర్వ పరాలపై విచారణ చేపట్టారు. ఇక్కడ దవాఖాన సూపరింటెండెంట్ సునీతారాణి, వైద్య సిబ్బంది శ్రవణ్‌కుమార్, నయీమ్, సాయి, వెంకటేశ్, ప్రసాద్, సంతోష్ ఉన్నారు.

పెగడపల్లి , మే 6: పెగడపల్లి ప్రభుత్వ వైద్య, ఆరోగ్య కేంద్రం వద్ద సోమవారం వైద్యాధికారులు, సిబ్బంది నిరసన తెలిపారు. కోరుట్ల ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సిబ్బం దిపై దాడిని ఖండిస్తూ, నల్ల బ్యాడ్జీలతో ఆందోళనకు దిగారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారులు నరేశ్, రమ, నర్సింగ్ అధికారి రవికిరణ్, సూపర్‌వైజర్లు జయశీల, తార ఉన్నారు.

పెగడపల్లి: ప్రచారంలో భాగంగా నామాపూర్‌లో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న నందిని

తండ్రి గెలుపు కోసం తనయ ప్రచారం

- ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించిన కొప్పుల ఈశ్వర్ కూతురు నందిని

పెగడపల్లి , మే 6: పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం కూతురు నందిని ఊరూరా ముమ్మర ప్రచారం చేస్తున్నారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. గడపగడపనూ తడుతూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. సోమవారం పెగడపల్లి, నామాపూర్ గ్రామాల్లో స్థానిక నేతలతో కలిసి క్యాంపెయిన్ చేపట్టారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా కొప్పుల అందించిన సేవలను ప్రజలకు వివరించారు. మళ్లీ గెలిపించి అభివృద్ధికి చోటివ్వాలని కోరారు. ఉపాధి కూలీల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని విన్నవించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు లోక మల్లారెడ్డి, బండి వెంకన్న, నాయకులు గోలి సురేందర్‌రెడ్డి, ఉప్పుగండ్ల నరేందర్‌రెడ్డి, ఇనుగాండ్ల కరుణాకర్‌రెడ్డి, కొమువెల్లి ఆనందం, చిర్ర రమనాకర్, మాదారపు కరుణాకర్‌రావు, బొమ్మెన స్వామి, కోరుకంటి రాజేశ్వర్‌రావు, తిరుపతినాయక్, లక్ష్మణ్, బాబుస్వామి, ఆంజనేయులు, పెద్ది సంతోష్, నాగుల రాజశేఖర్ గౌడ్, వెల్మ సత్యనారాయణరెడ్డి, భోగ లక్ష్మీనారాయణ, రవీందర్, శ్రీనివాస్, ఆనందం, అజయ్, దేవయ్య, గంగరాజం, అర్చన, పద్మ, గంగవ్వ, జమున ఉన్నారు.

కొప్పుల గెలుపు కోసం ..

వెల్గటూర్, మే 6 : ఎండపల్లి మండలంలోని కొత్తపేటలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఉపాధి పనిప్రదేశానికి వెళ్లి కూలీలతో ముచ్చటించారు. సమస్యలను తెలుసుకునానరు. ఆరు గ్యారెంటీలివ్వని కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధిచెప్పాలని కోరారు. కారు గుర్తుకు ఓటేసి కొప్పుల ఈశ్వర్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. అనంతరం ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పాకెట్లు పంపిణీ చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సింహాచలం జగన్, రాజారాంపల్లి ఎంపీటీసీ గాజుల మల్లేశం, మెతుకు స్వామి, కంది విష్ణు, కోడి గంగయ్య, గంగాధర రాజేశం, భూరగడ్డ మానిక, జాడి దుష్యంత రాణి, దుర్గం కృష్ణ ఇప్పల రాజు, మేకల రాజేశం, రాంరెడ్డి ఉన్నారు.

కారుకు ఓటేయాలి

గొల్లపల్లి, మే 6: అభివృద్ధిని ఆకాంక్షించే నాయకుడు కొప్పుల ఈశ్వర్‌ను పెద్దపల్లి ఎంపీగా గెలిపించాలని మండలంలోని వెంగళాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం చేశారు. ఉపాధి కూలీలను కలిసి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జలంధర్, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు కిషన్, మాజీ ఉప సర్పంచ్ మల్లారెడ్డి ఉన్నారు.

కారు గుర్తుకు ఓటేసి బాజిరెడ్డిని గెలిపించాలి

మోహన్‌రావుపేటలోని ఓ హోటల్‌లో టీ తాగుతున్న ఎమ్మెల్యే

కోరుట్ల రూరల్, మే 6 : నిజామాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ఓటర్లకు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని మోహన్‌రావుపేట లో ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఓ హోటల్‌లో గ్రామస్తులు, యువకులతో టీ తాగుతూ ముచ్చటిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే విద్యార్థిను లతో మాట్లాడారు. ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షులు దారిశెట్టి రాజేశ్, అన్నం అనిల్, నాయకులు దుంపేట రమేశ్ ఉన్నారు.

ఏటీఎం, వైన్ షాపులో చోరీకి విఫలయత్నం

పోలీసుల అదుపులో నిందితులు

కోరుట్ల, మే 6: పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న ఎస్‌బీఐ ఏటీఎం, పక్కనే ఉన్న ఓ వైన్ షాపులో ఆదివారం రాత్రి ఆగంతకులు దొంగతనానికి యత్నించారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న ఎల్‌జీ వైన్ షాపులో చోరీ చేసేందుకు యత్నించిన దొంగలు షట్టర్ తాళాలు పగులగొట్టిన మరో తాళం తెరుచుకోకపోవడంతో వెనుదిరిగారు. పక్కనే ఉన్న ఏటీఎం మిషన్‌లోకి చొరబడ్డ దొంగలు మిషన్ పైభాగాన్ని ధ్వంసం చేశారు. ఏటీఎం తెరుచుకోకపోవడంతో అక్కడి నుంచి వెనుదిరిగారు. పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులను చూసి పారిపోతుండగా వెంబడించి పట్టుకున్నారు. ఇద్దరు నిందితులను ఆదుపులోకి తీసుకున్న పోలీసులు స్టేషన్‌కు తరలించారు. వీరు మధ్యప్రదేశ్‌కు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వీరు స్థానికంగా ఉన్న మామిడికాయల మార్కెట్‌లో పని చేస్తున్నట్లు సమాచారం. కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు.

దుండగులు ధ్వంసం చేసిన ఏటీఎం

పసుపు @ 16,500

మెట్‌పల్లి,మే 6:మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం పసుపు ధరలిలా ఉన్నాయి. కాడి రకం క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ. 16,500, కనిష్ఠంగా రూ. 13 వేలు, గోళ రకానికి క్వింటాల్‌కు రూ. రూ. 15 వేలు, కనిష్ఠంగా రూ. 12, 899, పసుపు చూర క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ. 13,220, కనిష్ఠంగా రూ. 7,699 ధర పలికింది. ఇప్పటి వరకు మార్కెట్‌లో 28177 క్వింటాళ్ల పసుపు కొనుగోలు జరిగినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

హుండీ ఆదాయం రూ. 1.62 లక్షలు

మెట్‌పల్లి రూరల్, మే 6: మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ శివారు గండిహనుమాన్ ఆలయ హుండీ ఆదాయాన్ని దేవాయశాఖ సిబ్బంది సోమవారం లెక్కించారు. రూ. 1,62, 622 ఆదాయం సమకూరిందని ఆలయ ఈవో విక్రమ్ తెలిపారు.

ఎంపీ సురేశ్‌రెడ్డి పరామర్శ

కథలాపూర్, మే 6 : కథలాపూర్ మండలం అంబారిపేట మాజీ సర్పంచ్ గోపు శ్రీనివాస్ భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం రాజ్యసభ సభ్యుడు సురేశ్‌రెడ్డి శ్రీనివాస్‌ను పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఆయన వెంట ఎంపీటీసీ గంగారాజం, నాయకులు చీటి విద్యాసాగర్‌రావు, చిన్నయ్య, సత్యం, గంగాధర్, మనోజ్ ఉన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

జగిత్యాల రూరల్, మే 6: అర్బన్ మండలం మోతె గ్రామానికి చెందిన సంగేపు గంగరాజు వడ దెబ్బతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంట జడ్పీటీసీ మహేశ్, మాజీ సర్పంచ్ స్వప్నా రాజేశ్వర్ రెడ్డి, జుంబర్తీ శంకర్, తుమ్మ గంగాధర్, శ్రీనివాస్ ఉన్నారు.

రైతు మృతిపై విచారణ

సారంగాపూర్, మే6: బీర్‌పూర్ మండలంలోని మంగెళ పరిధిలోని గొండుగూడెంకు చెందిన కొమురం సోము (58) అనే రైతు వడదెబ్బ తగిలి శుక్రవారం మృతి చెందాడు. సోమవారం మండల వైద్యాధికారి, వైద్య సిబ్బంది గ్రామానికి చేరుకుని మృతిపై విచారణ చేపట్టారు. కుటుంబీకులతో మాట్లాడి వివరాలు సేకరించారు. గొండు గూడెంలో వైద్యసిబ్బంది శిబిరం నిర్వహించి వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన క ల్పించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు పంపిణీ చేశారు. అలాగే సారంగాపూర్ పీహెచ్‌సీలో ఆశాడే సందర్భంగా ఆయా గ్రామాల ఆశ కార్యకర్తలు వైద్యసిబ్బందితో సమావేశం నిర్వహించి వడదెబ్బపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మండల వైద్యాధికారి శివకుమారి, సూపర్ వైజర్లు కిశోర్ పవార్, సులోచన, కుద్దుస్ పాల్గొన్నారు.

తాండ్రాలలో బడిబాట

కథలాపూర్, మే 6 : మండలంలోని తాండ్రాలలో సోమవారం బడిబాట నిర్వహించారు. ఎంఈవో ఆనందరావు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న వసతులు, ఫలితాల గురించి వివరించారు. కాంప్లెక్స్ హెచ్ఎం కిషన్‌రావు, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం స్వామి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బందికి శిక్షణ

జగిత్యాల, మే 6: జిల్లా పరిధిలోని ఆపరేషన్ అండ్ మెయింటేనెన్స్‌లో పని చేస్తున్న జూనియర్ లైన్‌మెన్, ఫోర్‌మెన్ క్యాడర్‌లోని 451 మంది సిబ్బందికి జగిత్యాలలోని డిప్లొమా ఇంజినీర్స్ భవనంలో సోమవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా విద్యుత్ అధికారి సత్యనారాయణ నాణ్యమైన కరెంట్ సరఫరాకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఏమైనా సమస్యలు ఎదురైనప్పుడు వినియోగదారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ పరిష్కరించాలని సూచించారు. వేసవిలో పెరిగే లోడ్‌కు అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలన్నారు. వర్షాలు, ఈదురు గాలులు వీచే సమయంలో ప్రమాదాల నివారణకు చేపట్టిన చర్యలను వివరించారు. డీఈ టెక్నికల్ గంగారాం, ఏడీఈ మనోహర్, రాజమల్లు, నగేశ్ ఉన్నారు.

దగ్ధమైన గుడిసె పరిశీలన

కొడిమ్యాల, మే 6 : మండల కేంద్రానికి చెందిన దండుగుల శేఖర్ పూరి గుడిసె సోమవారం షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధం కాగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరిశీలించారు. ప్రమాదానికి కారణం తెలుసుకొని బాధితులకు తక్షణ సాయం కింద రూ. 5 వేలు అందించారు. ఇక్కడ సింగిల్ విండో చైర్మన్ రాజ నర్సింగరావు, కాంగ్రెస్ మండలా ధ్యక్షుడు చిలువేరి నారాయణగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జీవన్‌రెడ్డి ఉన్నారు.

బాధితులకు రూ. 1.10 లక్షల ఆర్థిక సాయం

మెట్‌పల్లి రూరల్: నగదు అందజేస్తున్న దాతలు

మెట్‌పల్లి రూరల్, మే 6: మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన ముదాం గంగాధర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా, ఆయన కుటుంబ సభ్యులకు ఫ్రీడమ్ హెల్పింగ్ హ్యాండ్స్, దాతల సహకారంతో రూ. 1.10 లక్షల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఫ్రీడమ్ హెల్పింగ్ హ్యాండ్స్ రూ. 50 వేలు, స్నేహితులు, దాతల విరాళాలు రూ. 60 వేలు, మొత్తం రూ. 1.10 నగదును గంగాధర్ కుమారుడు తేజకు అందించార